RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 01 గురువారం సంపుటి : 28 సంచిక : 25

# ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడితో మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డి తో ఏలూరి భేటీ





అగ్ని న్యూస్,హైదరాబాద్: భారత ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలతో,సీనియర్ రాజకీయ నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి భేటీ అయ్యారు. వెంకయ్యకు కేంద్రం పద్మవిభూషణ్ ఇవ్వడం తెలుగువారందరికీ గర్వకారణ మని ఈ సందర్భంగా ఏలూరి అన్నారు. తెలుగు రాజకీయాలతో పాటుగా, దేశ రాజకీయాలకు విలువ నేర్పిన యోధుడు వెంకయ్య నాయుడు అంటూ ఆయన కితాబిచ్చారు. దేశ రాజకీయాల్లో వెంకయ్యానాయుడి వంటి విలక్షణ నాయకులు కొందరు మాత్రమే ఉంటారని, నిరంతరం ఆయన తెలుగు భాష అభివృద్ధి కోసం, తెలుగుజాతి కోసం పనిచేశారని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కీర్తించారు. సమకాలీన రాజకీయాలు విలువలతో ఉన్నప్పుడు దేశ ప్రజలకు మేలు జరుగుతుందని వెంకయ్య సూచనలు నేటికీ ఆదర్శమని ఈసందర్భంగా ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. విషయం ఏదైనా, సూటిగా స్పష్టంగా చెప్పడంలో వెంకయ్యను మించినవారుండరని ఏలూరి అన్నారు. ఈ సందర్భంగా ఫార్మా రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణల గురించి ఏలూరి, వెంకయ్యకు వివరించారు.కొత్తగా ఫార్మా రంగం ఎలాంటి అడుగులు వేస్తోంది రీసెర్చ్ రంగంలో వస్తున్న మార్పుల గురించి ఏలూరి,వెంకయ్యానాయుడికి వివరించారు. రీసెర్చ్ ఎంతగా అభివృద్ధి చెందితే ప్రజలకు అంత మేలు జరుగుతుందని ఈ సందర్భంగా వెంకయ్య అన్నారని, డాక్టర్ ఏలూరి వివరించారు. అలాగే కిరణ్ కుమార్ రెడ్డి తో కూడా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పలు విషయాలు చర్చించారు.

# సమస్యల పై వాడీవేడిగా చర్చ

- ఆక్రమణలు కనిపించడం లేదా?
- టీడీపీ కౌన్సిలర్ నాలి



అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కాపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం సాయంత్రం శ్రీ పొట్టి శ్రీరాములు సమావేశ మందిరంలో వాడీవేడిగా జరిగింది. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్ లు తమతమ వార్డు లలో నెలకొన్న సమస్యలపై అధికారులను నిలదీశారు. 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ మాట్లాడుతూ పట్టణంలోని ..2వ పేజీలో

# జనసేన పాదయాత్ర కు బ్రహ్మారథం పట్టిన అభిమానులు





అగ్ని న్యూస్,మార్కాపురం: జనసేన పాదయాత్ర కు అభిమానులు బ్రహ్మారథం పట్టారు.పట్టణం నుంచి వెలిగొండ ప్రాజెక్ట్, ప్రత్యేక జిల్లా కోసం జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ తలపెట్టిన పాదయాత్ర మూడవ రోజు కొనకనమిట్ల గ్రామం నుండి బయలుదేరి పొదిలి పట్టణానికి చేరుకుంది. ఈ యాత్ర కు టీడీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి నేతృత్వం లో తెలుగు దేశం పార్టీ

..2వ పేజీలో

## 200 మద్యం బాటిళ్లు స్వాదీనం



అగ్ని న్యూస్, త్రిపురాంతకం:యర్రగొండపాలెం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకున్నారు. త్రిపురాంతకం మండలంలోని త్రిపురాంతకం గ్రామము నందు 200 మద్యపు బాటిళ్లను, రెండు మోటారు వాహనాలను స్వాధీన పరుచుకొన్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. సదరు మద్యపు బాటిళ్లకు సంభందించి నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేశామని తెలిపారు. గుమ్మా అంజయ్య, పుల్లగొర్ల నర్సింహులు, కొండ్రు రామారావు, దూదేకుల మీరావలి లపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టడం జరుగుతుందని అన్నారు.యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాయందు ఎక్కడైనా బెల్ట్ షాపులు, నాటు సార తయారీ, అమ్మకాలు జరుగుతుంటే వివరాలు తమ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ దాడులలో యర్రగొండపాలెం సెబ్ ఎస్ఐ వై.మోహన్,కానిస్టేబుల్స్ సి.రమేష్ బాబు,ఎస్.శ్రీనివాసులు పాల్గొన్నారు.







## సమస్యల పై వాడీవేడిగా చర్చ

ప్రధాన వీధులలో ఆక్రమణలు ఎక్కువయ్యాయి అని, కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు.రోడ్ల వెంట ఉన్న షాపుల నుంచి ఎంత అద్దెలు వస్తున్నాయి, వివరాలు చెప్పాలని డిమాండ్ చేశారు.కో ఆప్షన్ మెంబర్ గుంటక వనజాక్షి మాట్లాడుతూ పురపాలక సంఘం కార్యాలయంలో మహిళా కౌన్సిలర్ లకు కనీస గౌరవం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యాలయ ఆవరణలో మహిళా కౌన్సిలర్ లకు విశ్రాంతి గది, వాష్ రూమ్స్ లేకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గత కొన్ని పర్యాయాలు గా తాము డిమాండ్ చేస్తున్నా అధికారులు, చైర్మన్ స్పందించక పోవడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. పలువురు కౌన్సిలర్ లు తమ వార్డుల్లో ఉన్న సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. సమావేశంలో వైస్ చైర్మన్ లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, కమిషనర్ రవీంద్ర,డీఈ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పాదయాత్ర కు బ్రహ్మరథం పట్టిన అభిమానులు

నాయకులు, కార్యకర్తలు మద్దతు పలికారు.ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తి కాకుండానే అబద్ధాలు చెప్పడం సిగ్గు చేటు అన్నారు. జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది అని అన్నారు. పాదయాత్ర పొదిలి చెక్ పోస్టు నుండి పొదిలి టౌన్ నందు పాత బస్టాండ్ సెంటర్ ల మీదుగా సాగింది.

## ఉత్తమ అధికారులను సత్కరించిన రెడ్డి సంక్షేమ సేవాసంఘం



అగ్ని న్యూస్,మార్కాపురం: రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలొ ఉత్తమ అవార్డులు పొందిన రెడ్డ సామాజిక వర్గానికి చెందిన వారికి సన్మానం నిర్వహించారు. ప్రజలకు దగ్గరగా ఉండి ఎన్నో సేవలు చేసి ప్రజల మన్ననలు పొంది, మన జిల్లా కలెక్టర్ చే ఉత్తమ అవార్డులు పొందిన త్రిపురాంతకేశ్వర ఆలయం ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి, మార్కాపురం జడ్పీ బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మునగాల చంద్రశేఖర్ రెడ్డి,వేములకోట పంచాయతీ విఆర్ఓ చింతగుంట సుబ్బరామిరెడ్డి , దరిమడుగు సర్పంచ్ బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా వారి నివాసాల దగ్గరికి వెళ్లి రెడ్డి సంఘం తరపున సన్మానించారు. ఇలాంటి ఎన్నో సేవలు ప్రజలకు అందించి ఇంకా ఉన్నత పదవులకు చేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి , ఆర్వీ సుబ్బారెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి ,వెన్న వెంకట రెడ్డి ,టౌన్ అధ్యక్షుడు తిరుమలరెడ్డి వెంకటరామిరెడ్డి ,మండల అధ్యక్షులు కుందూరు రమణారెడ్డి ,కందుల బలరాం రెడ్డి ,రావి చెంచిరెడ్డి ,బత్తుల పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పంట-నీరు ప్రణాళిక పై రైతులకు అవగాహన



అగ్ని న్యూస్,పెద్దారవీడు: పంట-నీరు ప్రణాళిక పై రైతులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు సర్పంచ్ అధ్యక్షతన పంట-నీరు ప్రణాళిక పై కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సమీకృత సాగునీరు, వ్యవసాయ పరివర్తన పథకం లో ఉండే మండలంలోని పెద్దారవీడు, దేవరాజుగట్టు, గొబ్బూరు గ్రామలకు చెందిన 150 మంది రైతులతో సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి మాట్లాడుతూ జల చక్రం, ఏ పంటకు ఏ మేరకు నీరు అవసరం,అదేవిధంగా ఏ పంటకు నీరు ఎంత వినియోగించుకోగలదో భూగర్భజలం ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఈ కార్యక్రమంలో వివరించారు.ఈ కార్యక్రమంలో భూగర్భ జల శాఖ జాయింట్ డైరెక్టర్ కే యస్ శాస్త్రి ,భూగర్భ జల ఏఈ రాజ వర్ధన్ రెడ్డి , ఏపీడీ బి. రోశమ్మ , వ్యవసాయ అధికారి బుజ్జీ బాయి,ఉద్యాన అధికారి ఆది రెడ్డీ లు పాల్గొన్నారు.

## నీటి సమస్యను తీర్చండి - రోడ్డు ప్రమాదాలు నివారించాలి



అగ్ని న్యూస్, కంభం: నీటి సమస్యను తీర్చి, రోడ్డు ప్రమాదాలు నివారించాలని సర్వ సభ్య సమావేశంలో అధికారులను, సభ్యులు కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీపీ తులసమ్మ, జడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి, ఎంపీడీవో ప్రసాద్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది.వివిధ సమస్యలపై చిన్న కంభం గ్రామ సర్పంచ్ రసూల్ మాట్లాడుతూ ఒక అవినీతి విఆర్ఓ పై మండిపడ్డారు.కో ఆప్షన్ సభ్యులు సలీమ్ మాట్లాడుతూ నీటి పారుదల శాఖ అధికారులు ఎండల కాలం నీటి సమస్య ను తీర్చాలని, ఎక్కడైతే లీకేజీలు ఉన్నాయో లీకేజీలను పూడ్చాలని, నీరు పంట కాలవల గుండా వెళుతుంది అన్నారు. అలాగే అనంతపూర్ విజయవాడ బైపాస్ రోడ్డు లో ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానిక తహసీల్దార్ కు తెలియజేశారు.కంభం సర్పంచి పల్నాటి బోడయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనానికి 25 లక్షల రూపాయలు మంజూరయ్యాయని త్వరగాఅంబేద్కర్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని తహశీల్దారు ను కోరారు.ఈ సర్వసభ్య సమావేశంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు. వివిధ గ్రామ సర్పంచులు. ఎంపీటీసీలు.కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ చేసిన న్యాయమూర్తి



అగ్ని న్యూస్, గిద్దలూరు: స్థానిక సబ్ జైల్ ను అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.9 మంది మగ ఖైదీలు,ఒక ఆడ ఖైదీ ఉన్నారని వారి కేసు వివరములు, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదైనా కేసులో న్యాయవాదిని నియమించుకొనే ఆర్థిక స్థోమత లేని వారికి ఉచితంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యాయ వాదిని నియమిస్తామని తెలిపారు. క్షణికావేశంలో చేసే తప్పులకు మీరు జైల్ కు రావాల్సి వచ్చిందని,అందువలన మీ కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురి అవుతున్నారని,ఇక మీదట ఇలాంటి తప్పులు చేయవద్దని కోరారు.అనంతరం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో వీధి బాలల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు లోని అర్బన్ కాలనీ నందు ప్యానల్ న్యాయవాదులు, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.అందరు పిల్లలను బడికి పంపించ వలెనని తల్లిదండ్రులకు, న్యాయవాదులు తెలిపారు.వీధి బాలలు ఎవరైనా ఉన్న,చదువుకు దూరంగా ఉన్న పిల్లలు ఉంటే మాకు తెలియ జేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జైల్ ఇంచార్జి సూపరిండెంట్ రవీంద్ర నాథ్, న్యాయవాదులు ఎం.పిచ్చయ్య, యస్.కె.ఫాజిల్,కె.జనార్దన్,కోర్ట్ కానిస్టేబుల్ ఏ.ప్రసాద్,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు పాల్గొన్నారు.

# ఎస్ టి యు నూతన కార్యవర్గం ఎన్నిక




అగ్ని న్యూస్, పుల్లల చెరువు: ఎస్ టి యు నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశం పూర్ణయ్య అధ్యక్షతన పిడికిటివాని పల్లి జడ్పీ హై స్కూల్ లో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశం లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించి, సి పిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని, ఆర్థిక బకాయిలనువెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏం పూర్ణయ్య, డి వెంకటేశ్వర్లు నాయక్, ఆర్ మాలకొండ నాయక్ లక్ష్మీ నారాయణలు పాల్గొని ఎస్ టి యు మండల శాఖ నూతనకార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా ఎం కోటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులుగా అధ్యక్షులు ఎం పూర్ణయ్య, ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఏడుకొండలు, జిల్లా కౌన్సిలర్లుగా ఎం లక్ష్మీనారాయణ, ఆర్ దేశనాయక్, డి వెంకటేశ్వర్లు నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికకు ఎన్నికల పరిశీలకులుగా ఆర్ మాలకొండ నాయక్ వ్యవహరించారు.

# ఓటర్లుగా నమోదుకు మరో అవకాశం


అగ్ని న్యూస్,త్రిపురాంతకం: ఓటు అనేది రాజ్యాంగము కల్పించిన హక్కు అని, ప్రతి పౌరుడు తప్పనిసరి గా ఓటు హక్కు వినియోగించు కోవాలని అది ప్రతి పౌరుని బాధ్యత అని త్రిపురాంతకం మండల సచివాలయ కన్వీనర్చల్లా ఎల్లారెడ్డి తెలిపారు.ఇప్పటికి ఓటర్ల జాబితా లో పేరు లేనివారికి,ఓటర్ గా నమోదు చేసుకోని వారికి ఎన్నికల కమిషన్ మళ్ళీ మరో అవకాశం కల్పించిందని , రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల లో వేటు వేయడానికి మంచి అవకాశం కల్పించిందన్నారు. 18 సంవత్సరాల వయసు దాటినా వారు ఖచ్చితంగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని నూతన ఓటర్ గా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

# ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పాల్పడిన వారిపై ప్రత్యేక చర్యలు




అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండల కేంద్రంలో బుధవారం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సామాజిక తనిఖీ ప్రజా వేదికను ఎంపీడీవో రాజ్ కుమార్ అధ్యక్షతన జిల్లా పీడీ శీనా రెడ్డి, ఏపీడి నిర్మలదేవి, విజిలెన్స్ అధికారి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం భాగంగా 19 పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి 11825 జాబ్ కార్డులు ఉండగా 2022- 23 ఆర్థిక సంవత్సరంలో 12 కోట్ల 26 లక్షల 78 వేల రూపాయలు ఖర్చు చేసినట్లు, 6.63,716 పని దినాలు కల్పించినట్లు సామాజిక తనిఖీ బృందం ప్రజా వేదికల వెల్లడించారు. ఈ నేపథ్యంలో 19 పంచాయతీల పరిధిలోని ప్రజా వేదికలో ఎస్ఆర్పి నాగార్జున వెల్లడించిన వివరాల ప్రకారం అధిక సంఖ్యలో మస్టర్ లలో పేమెంట్ చేయటం భారీగా అవినీతి జరిగిందని ,దీంతో 50 లక్షల వరకు అవినీతి అక్రమాలు జరిగాయని, 30 లక్షల వరకు రికవరీ రాశారని సామాజిక తనిఖీ బృందం వెల్లడించారు.కొన్ని పంచాయతీలలో మస్టర్ లలో సంతకాలు లేకుండా పేమెంట్ చేశారని, కొన్ని కొన్ని పంచాయతీలలో ఇతర జిల్లాలలో ఉన్నటువంటి వారికి మస్టర్లు వేసి పేమెంట్ చేశారని వెల్లడించారు. కొన్ని పంచాయతీలలో పని ఆనవాలు లేకుండా వారికి మస్టర్ పేమెంట్ చేశారని, కూలీలు చేసినటువంటి పనులలో భారీగా కొలతలు తేడాలు వచ్చాయని సామాజిక తనిఖీ బృందం వెల్లడించారు. అనంతరం పంచాయతీల వారీగా పంచాయతీలలో చేసినటువంటి పని వివరాలు సామాజిక తనిఖీలు ప్రజా వేదికలో వివరించారు.ఈ సందర్భంగా జిల్లా పీడీ శీనా రెడ్డి మాట్లాడుతూ టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు అక్రమాలకు పాల్పడిన వారిపై ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దామచర్ల సమక్షంలో టీడీపీ లో చేరిన వైసీపీ నాయకులు




అగ్ని న్యూస్, ఒంగోలు: వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి చెందిన పలువురు నాయకులు బుధవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ సమక్షంలో తెలుగు దేశం పార్టీ లో చేరారు ఒంగోలు నగరంలోని టీడీపీ కార్యాలయం వద్ద బుధవారం సాయంత్రం వైసీపీ నాయకులు 38వ డివిజన్ కు చెందిన కొట్టె వెంకటేశ్వర్లు, 29వ డివిజన్ కు చెందిన పోతంశెట్టి దుర్గా ప్రసాద్ తో పాటు సుమారుగా 100 కుటుంబాలు ఆ పార్టీని వీడి టీడీపీ లోకి రావడం జరిగినది.వారికి జనార్దన్ తెలుగుదేశం పార్టీ కండువాలను వేసి ,పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ మా మద్దత్తు జనార్దన్ కే అని, 2024లో ఒంగోలు ఎమ్మెల్యే గా దామచర్ల గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం జనార్దన్ మాట్లాడుతూ ఒంగోలు అభివృద్ధి కోసం మీరంతా పార్టీలోకి రావడం చాలా సంతోషకరం అని తెలిపారు.

## వాగ్దేవిలో అంబరాన్నంటిన ఫేర్వెల్ డే సంబరాలు





అగ్ని న్యూస్,మార్కాపురం:పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ కే సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా చదువును ఇష్టంగా చదవాలని, తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ మంచి ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్యార్డ్ చైర్మన్ డాక్టర్ షంషీర్ అలి బెగ్, దరిమడుగు జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం తిరుపతిరెడ్డి, వైడిపాడు హెచ్ఎం ఎస్సీ అహ్మద్, పెద్దనాగులవరం హెచ్ఎం జి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పీవీ రంగారెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలోకళాశాల చైర్మన్ గొలమారి శివారెడ్డి, కరస్పాండెంట్ మోహన్, డైరెక్టర్లు కే శ్రీనివాసరావు, జి కళ్యాణ్ రెడ్డి, పి రవికుమార్ రెడ్డి ,ఎస్ ఏ రెహమాన్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ప్రకాశం రీజనల్ కోఆర్డినేటర్ గా చెవిరెడ్డి



అగ్ని న్యూస్, ఒంగోలు: వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు వైయస్. జగన్మోహన్రెడ్డి ,ఒంగోలు పార్లమెంట్ ఇన్చార్జి గా చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి ని నియమించారు. ఒంగోలు పార్లమెంటు ని యోజకవర్గంతో పాటు కందుకూరు, సంతనూతలపాడు, కావ లి అసెంబ్లీ నియోజకవర్గాలకు రీజినల్ కో-ఆర్డినేటర్ గా చెవి రెడ్డి భాస్కర్ రెడ్డిని నియమించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



## నేడు బిజేపి మహాధర్నా

### - కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల

అగ్ని న్యూస్, మార్కాపురం: బిజేపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ ధర్నాస్థలి వద్ద నేటి ఉదయం 9 గంటలకు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ ఒ క ప్రకటనలో తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు గురించి, రైతుల సమస్యల పై పరిష్కారం కోసం "మహా ధర్నా" నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనవలసినదిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గం సమావేశం విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్‌నందు జరుగునని తెలిపారు. ఈ మహా ధర్నా సమావేశములో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురు కుమారస్వామి, ఒంగోలు జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, బిజెపి ఒంగోలు జిల్లా ఇన్చార్జి రవి శంకర్, రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జి పడుసూరి శ్రీనివాసరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్, ఒంగోలు జిల్లా కిసాన్ మోర్చా ఇన్చార్జి కంచర్ల మురళీకృష్ణ నాయుడు తదితరులు పాల్గొంటున్నారని కావున కిసాన్ మోర్చా జిల్లా పదాధికారులు, రాష్ట్ర, జిల్లా పదాధికారులు, రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల ప్రెసిడెంట్స్, కార్యకర్తలు, భాజపా అభిమానులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.




# వృత్తి నైపుణ్య కోర్సులపై విద్యార్థులకు అవగాహన




అగ్నిన్యూస్,మార్కాపురం: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్ లో భాగంగా ఇండస్ట్రియల్ ఫీల్డ్ విజిట్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని జార్జ్ ఇంజనీరింగ్ కాలేజీ ని విద్యార్థులు సందర్శించారు. కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ కోర్సులను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను కళాశాల యాజమాన్యం అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఒకేషనల్ టెక్నికల్ కోర్సుల ద్వారా విద్యార్థులకు ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలను త్వరగా లభిస్తాయని గడిచిన రెండు సంవత్సరాల నుంచి  వృత్తి విద్యా కోర్సును అభ్యసించినపదవ తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత సర్టిఫికెట్ సైతం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో  ఉపాధ్యాయుడు భాస్కర రెడ్డి, ఒకేషనల్ ట్రైనర్ సాధన, విద్యార్థులు పాల్గొన్నారు.

